కర్నూలు | నంద్యాల

వార్త

9 నవంబర్ 2022 బుధవారం పేజీలు 4


# గడప గడప పర్యటనలో ఎమ్మెల్యే శిల్పాకు బ్రహ్మరధం

**శ్రీశైలంప్రాజెక్టు,నవంబర్08,ప్రభాతవార్త :** ఎమ్మెల్యే శిల్పాచక్రపాణిరెడ్డి గత మూడు రోజుల సుండిపెంట పర్యటనలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజలు బ్రహ్మరథం పట్టారు.కాలనీలో అన్ని ప్రాంతాల్లో కలియ తిరుగుతూ సమస్యలను అడిగితెలుసుకున్నారు.ఈక్రమంలోనే పరిష్కారానికి నోచుకోని వాటిని వెంటనే అక్కడిక్కడే అదికారులతో మాట్లడి పరిస్కరించడం జరిగింది.ఈ నేపథ్యాంలోనే కార్యక్రమంలో జగనన్న పాలన ఆయన పెదలకు అందజేస్తున్న పధకాలు వాటి తీరుతేన్నులపై ప్రజలను అడిగితెలుసుకున్నారు. పెదలందరికి అందుబాటులో ఉంటూ తమకు అండగా నిలుస్తానని తెలిపారు.కాగా ప్రజలందరికి తమ నియోజకవర్గంలో కావలసిన సౌకర్యాలన్నింటిని చేరువయ్యేవిధంగా పనిచేయడం జరుగుతుందన్నారు. అదే విదంగా కాలనీలో ప్రజల సమస్యలు ఏమైన ఆర్జిల రూపంలో వచ్చిన వాటిని తక్షణమే పరిశీలించి పరిస్కారం చేయాలని అదికారులకు సూచించారు. సుండిపెంటను మరింత అభివృద్ధి దశలో ముందుకు తీసుకుపోయే విధంగా తాను పనిచేయడం జరుగుతుందని అన్నారు.ఈ



కార్యక్రమంలో ఐటిడిఏ పిఓ రవింద్రరెడ్డి, ఏంపిడిఓ,శ్రీశైలం మండలం తహశీల్దార్ రాజేంద్రసింగ్,వైధ్యులు సోమశేఖరయ్య,శ్రీశైల మండలం వైసిపి నాయకులు భరత్‌రెడ్డి, వెంకటరెడ్డి,రజాక్ తదితరులు పాల్గోన్నారు.

## శ్రీశైలం ఆలయ..
## ద్వారాలు మూసివేత..!

**శ్రీశైలంప్రాజెక్టు, నవంబర్08, ప్రభాతవార్త :** శ్రీగిరిక్షేత్రం మంగళవారంనాడు చంద్రగ్రహణం కారణంగా ఉధయం 6.30 గంటల నుండి సాయంత్రం 6.30 గంటల వరకు ఆలయ ద్వారాలు మూసివేయడం జరిగిందని శ్రీశైలం దేవస్థానం కార్యనిర్వహణాదికారి ఎస్.లవన్న తెలిపారు. వేకువజామున 3.00 గంటలకు ఆలయ ద్వారాలు తేరచి ముందుగా మంగళవాయిద్యాలు,3.30 గంటల నుండి సుప్రభాతసేవ,4.30 గంటలకు శ్రీస్వామిఅమ్మవార్ల మంగళహరతులు జరిపించబడ్డాయి.మహమంగళహారతి సమయం నుండే భక్తులను సర్వదర్శనానికి అనుమతించడం జరిగింది.తదుపరి ఉదయం 6.30 గంటలకు ఆలయ ద్వారాలను మూసివేయబడ్డాయి.తిరిగి సాయంత్రం 6.30 గంటలు ఆలయద్వారాలు తెరచిన తరువాత ఆలయశుద్ధి, మంగళవాయిద్యాలు, సంప్రోక్షణ,ప్రదోషకాల పూజలు నిర్వహించబడ్డాయి.రాత్రి 8.00 గంటల నుంచి భక్తులను సర్వదర్శనానికి అనుమతించడం జరిగింది.అయితే భక్తులకు శ్రీస్వామివారి అలంకార దర్శనం మాత్రమే కల్పించబడింది.గ్రహణం కారణంగా అన్ని ఆర్జిత సేవలు,శాశ్వతసేవలు,పరోక్షసేవలు నిలుపుదల చేయబడ్డాయి. గ్రహణం కారణంగా మంగళవారం మధ్యాహ్నం భక్తులకు అన్నప్రసాద వితరణ కూడా నిలుపుదల చేయడం జరిగింది. రాత్రి 8.00 గంటల నుంచి అల్పాహారం అందజేయబడింది.



# 'అడుగు' అభివృద్ధికి 'ముందడుగు'..!

- 'డోన్ పట్టణం'లోకి రెండువైపులా 'డబుల్‌రోడ్డు ఎంట్రీ'
- రూ.6కోట్ల పనులను ప్రారంభించిన 'మంత్రి బుగ్గన'
- 'పాదయాత్ర'చేస్తూ అభివృద్ధికి 'ప్రారంభోత్సవాలు'
- 'బుగ్గన'తో 'కుడా' ఛైర్మన్ కోట్ల, వైస్‌చైర్మన్ భార్గవ్‌లు
- సమస్యలు వింటూ, పరిష్కరిస్తూ బుగ్గన 'కాలినడక'
- మోడల్‌స్కూల్ రోడ్డుకు మోక్షంతో విద్యార్థుల హర్షం
- జనసందోహంమధ్య ఉత్సాహంగా సాగిన 'పాదయాత్ర'





**డోన్, నవంబర్ 8, ప్రభాతవార్త :** అభివృద్ధి పనుల కోసం రాష్ట్ర ఆర్థికశాఖా మంత్రి బుగ్గన రాజారెడ్డి వేస్తున్న అడుగును కొనసాగిస్తూనే ఉన్నారు. కోట్లాదిరూపాయలు వెచ్చించి చేపట్టిన అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలను ఎంతదూరం ఉన్నాసరే పాదయాత్ర ద్వారానే నడుస్తూ వచ్చి వాటిని ప్రారంభించే వినూత్న కార్యక్రమాన్ని ఆయన నిర్విఘ్నంగా కొనసాగిస్తూనేవున్నారు. మూడేళ్ళ క్రిందట వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చినతర్వాత వివిద అభివృద్ధి కార్యక్రమాలకు దశలవారీగా అంకురార్పణ జరిగింది. యువ్వప్రాతిపదికపై జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు ఇప్పుడిప్పుడే ముగింపుదశకు వచ్చి కొన్ని ప్రారంభోత్సవాలకు శ్రీకారం చుట్టబడుతున్నాయి. దశాబ్దాలుగా ఎదురుచూసిన ఎంతో విలువైన అభివృద్ధిపనులను ప్రారంభించి ప్రజలకు వాటి సేవలను అందించే కార్యక్రమాలను చేపట్టే విషయంలో మంత్రి బుగ్గన నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారు. అభివృద్ధి పూర్తిఅయినవాటి ప్రారంభోత్సవాలను 10కి.మీ పరిదిలో ఒకే రోజు ఏర్పాటుచేసి వాటిని ప్రారంభించేందుకు ఆయా పల్లెలమీదుగా కాలినడకన పాదయాత్రచేస్తూ వచ్చి వాటిని ప్రారంభించేలా కార్యక్రమాన్ని చేపట్టారు. అయితే ఇదే సందర్భంగా పనులు పూర్తయినవాటి సంగతి సరే ఇంకా ఆ ప్రాంతంలో చేపట్టాల్సిన అభివృద్ధిపనులను జనం నుంచి సైతం సమస్యలను తెలుసుకునేందుకుకూడా పాదయాత్ర సవ్యంగా వుంటుందని ఆలోచించి 'సమస్యలు 'అడుగు' జనం...అదే తన అభివృద్ధికి ముందడుగు' అవుతుందన్న ఉద్దేశ్యంతో ప్రతి ప్రారంభోత్సవాన్ని కార్యకర్తల ఉరకలెత్తే ఉత్సాహంమధ్య మొదట చేపడుతున్నారు. సాదాసీదాగా మొదలుపెట్టిన బుగ్గన కాలినడక ప్రజల నుంచి పార్టీ కార్యకర్తలనుంచి కార్యక్రమం జరిగే సమీప గ్రామాల ప్రజలనుంచి అపూర్వమైన స్పందన లభిస్తుండటంతో దాన్ని మరింతగా కొనసాగిస్తూ పెద్దఎత్తున జనసందోహంమద్య కార్యక్రమం సాగేలా స్థానిక వైకాపా నాయకులు రూట్‌మ్యాప్‌ను సైతం తయారుచేసి అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలను పాదయాత్రచేస్తూ వచ్చి మంత్రి ప్రారంభించేలా చేస్తున్నారు.

**ఇక డబుల్ రోడ్డుతో డోన్ ఎంట్రీ..**

డోన్ పట్టణానికి ఇటు కర్నూలునుంచి అటు గుత్తివైపునుంచి ఉన్న ప్రధాన ప్రవేశ రోడ్లను డబుల్‌రోడ్డుగా మార్చారు.సుమారు రెండు రోడ్లకు కలిపి రూ.8కోట్లు మంజూరు కాగా ప్రస్తుతం కర్నూలువైపునుంచి ఉండే ప్రవేశం డబుల్‌రోడ్డు పని పూర్తికావడంతో మంత్రి బుగ్గన మంగళవారం ప్రారంభోత్సవం చేసారు.


• వివరాలు 2లో


## ఆ బోరుకు దిక్కెవరు..!

**: నీటి కష్టాలు ఎదుర్కొంటున్న కాలనీవాసులు..!**

**పత్తికొండ,నవంబరు 8,ప్రభాతవార్త :** పట్టణంలోని పాత శివాలయం వద్ద ఉన్న చేతిపంపు(బోరు) పనిచేయకపోవడంతో కాలనీ వాసులు నీటికష్టాలు ఎదుర్కొంటున్నారు. కాలనీవాసులు తమ అవసరాల నిమిత్తం ఈ చేతిపంపు బోరు ద్వారా నీటిని వాడుకునేవారు. అయితే బోరు చెడిపోవడంతో కాలనీవాసులు వాడుకునేందుకు నీరు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. సంబంధిత అధికారులకు విషయం తెలిసి కూడా తెలిసీ..తెలియనట్లు..గా వ్యవహరిస్తున్నారని కాలనీ ప్రజలు ఆరోపిస్తున్నారు. దాదాపు 2నెలలుగా బోరు పనిచేయడం లేదని పట్టించుకునేనాథుడే కరువయ్యారన్నారు. తక్షణమే బోరుకు మరమత్తులు చేసి నీరు వచ్చేవిధంగా చూడాలని ప్రజలు కోరుతున్నారు.



## చంద్రగ్రహణం సందర్బంగా..
## ఆలయం మూసివేత..!

**- సంప్రోక్షణ అనంతరం భక్తులకు స్వామి అమ్మవార్ల దర్శనం**



**మహానంది, నవంబరు 8, ప్రభాతవార్తః** ప్రముఖ శైవక్షేత్రమైన మహానంది క్షేత్రం రావుగ్రస్తోదయ చంద్రగ్రహణం సందర్భంగా ఆలయాన్ని మూసివేశారు. వేకువజామునే క్షేత్రానికి వచ్చిన భక్తులకు దర్శనం కల్పించి ఉదయం 7 గంటల సయయంలో ఆలయ చైర్మన్ కొమ్మా మహేశ్వర్‌రెడ్డి అధ్వర్యంలో ఆలయాన్ని మూసివేశారు. గ్రహనం అనంతరం ఆలయాన్ని శుద్ధిచేసి సంప్రోక్షణ చేసి పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు స్వామి అమ్మవార్ల దర్శనభాగ్యం కల్పించారు. ఆలయం తెరిసిన అనంతరం భక్తులు అధికసంఖ్యలో తరలివచ్చి స్వామి అమ్మవార్లను దర్శించుకునా న్నరు.



# అభివృద్ధి పనులు సకాలం పూర్తి చేయాలి - కలెక్టర్

- మండల అధికారులతో సమీక్షా
- పలు కార్యాలయాలను తనిఖీ
- తహసీల్దారుపై వచ్చిన ఆరోపణలపై నివేధిక తయారు చేయమని ఆర్డీఓకు ఆదేశం
- ప్రజలనుండి ఫిర్యాదు స్వీకరించిన కలెక్టర్
- నాడు-నేడు పనులను పరిశీలించిన కలెక్టర్



**వెలుగోడు,నవంబరు8,ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన జగనన్న ఇళ్ళ నిర్మాణం, పాఠశాలలో చేపట్టిన రెండవ విడత నాడు-నేడు అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని నంద్యాల జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సమూన్ పేర్కొన్నారు. మంగళవారం అయన వెలుగోడు మండలంలోని ఆకస్మీకంగా తనిఖీలు నిర్వహించారు. ముందుగా వెలుగోడు తహసీల్దారు కార్యాలయానికి చేరుకొని తహసీల్దారు పై వచ్చిన ఆరోపణాలపై పూర్తిగాస్థాయిలో విచారణ చేపట్టి నివేధికను అందజేయాలని అర్డీఓ దాసు అదేశించినట్లు సమాచారం. అనంతరం కార్యాలయంలో పలు రికార్డులను ఇన్‌చార్జ్ తహసీల్దారు శ్రీనివాసులు తెప్పించుకొని పరిశీలించారు. అనంతరం ఎంపీడీఓ అమానుల్లా, ఈఓఅర్డీ వెంకటరెడ్డి, హౌసింగ్ ఏఈ శ్రీనివాసులు, విద్యుత్తుశాఖ ఏఈ రవీంద్రనాథ్ నాయక్‌తో శాఖల పనితీరుపై అరా తీశారు. అనంతరం వెలుగోడులోని సచివాలయం2, మరియు 3 సచివాలయలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సహాయ ఇంజనీర్ చైతన్య సచివాలయ పరిధిలోని ఎన్ని జగనన్న ఇళ్ళు పూర్తి చేశారు అడిగి తెలుసుకొని మిగిత వాటినికూడా త్వరగతిన పూర్తి చేయాలని సూచించారు. అలాగే పాఠశాలలో చేస్తున్న నాడు-నేడు పనులను ప్రభుత్వ నిబంధన ప్రకారంలో సకాలం పూర్తి చేయాలని అదేశించారు. వెలుగోడు గ్రామపంచాయితీ కార్యదర్శి హరిలీలాతో మాట్లాడుతూ పంచాయితీ సిబ్బంది, ఇతర సిబ్బంది జీతాలను సకాలం చెల్లిస్తూన్నార, పారిశుధ్యపై ఏవైన సమస్యలు ఉన్నాయని అడగగా జీతాలు ఏలాంటి పెండింగ్ లేవని పారిశుద్ధ్యంపై పనులు సకాలం చేపడుతున్నామన్నారు. బయోమెట్రిక్ డివైస్ తక్కువగా ఉన్నాయని కలెక్టర్ దృష్టికి సచివాలయం సిబ్బంది తీసుకెళ్ళగా ఎంపీడీఓ ఎంపీడీఓ నిధుల నుండి కొనుగోలు చేయాలని సూచించారు. పలు మంది ప్రజలు తమ సమస్యలు పరిష్కరించాలని వినతులు ఇవ్వగా అందులో ఎక్కువగా రెవెన్యూ పరంగా ఉండడంతో వారిపై విచారించి పరిష్కరించాలని ఇన్‌చార్జ్ తహసీల్దారును అదేశించారు. అనంతరం ప్రాథమిక బాలికల (ఉర్దూ) పాఠశాలలో నాడు-నేడు కింద పనులను పరిశీలించిన వాటి వివరాలను ప్రధానోపాధ్యాయుడు అల్‌హజ్ ఇబ్రహీం ఖలీల్ అడిగి తెలుసుకోన్నారు. పనులకు సంబందించిన ఇసుక, సిమెంట్ సకాలంలో అందుతుందా అని అడగగా అలాంటి సమస్య ఏమి లేదని చెప్పగా పనులు సకాలంలో పూర్తి చేయమన్నారు. సచివాలయం 5 ఉన్న అర్‌బీకేను సందరి ్శంచి వివరాలను సేకరించారు. అలాగే జమ్మీనగర్ వాసులకు సుమారు 40 సంవత్సరాలను శ్మశానవాటికకు స్థలాన్ని కేటాయించమని వైస్ ఎంపీపీ శంకర్‌నాయక్ అడగగా దానికి సంబందించి స్థలాలని పరిశీలించి కేటాయించాలని తహసీల్దారు అదేశించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వేల్పుల జయపాల్, ఎంపీపీ లాలం రమేష్, ఎంపీటీసీ నసురుద్దీన్, జిల్లా కోఆప్షన్ సభ్యులు సులేమాన్,అర్ఐలు పెద్దన్న, అంజనేయులు, సర్వేయర్ ఉపేంద్ర, అయా సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ రాఘవేంద్రస్వామిని..
## దర్శించుకున్న కేంద్రమంత్రి

- ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మంత్రి
- కేంద్రమంత్రిని ఆశీర్వదించిన పీఠాధిపతి

**మంత్రాలయం, నవంబర్ 8, ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామిని కేంద్ర పార్లమెంట్ వ్యవహారాలు,బొగ్గుఘనుల శాఖమంత్రి ప్రహ్లాద్ జోషి మగళవారం దర్శించుకున్నారు. శ్రీమఠం అధికారులు కేంద్రమంత్రికి ఘనంగా స్వాగతం పలికారు.శ్రీమఠం ఆనవాయితీ ప్రకారం ముందుగా గ్రామదేవత మంచాలమ్మను దర్శించుకొని మంగళ హారతులిచ్చారు.అనంతరం శ్రీ రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్ర తీర్థులు శ్రీ రాఘవేంద్రస్వామి మొమెంటో, ఫల,పుష్ప, మంత్రాక్షితలతో ఆశీర్వదించారు.వీరివెంట కర్ణాటక హైకోర్టు జడ్జి దినేష్ కుమార్,రాఘవేంద్ర,సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్,డిఎస్‌పి వినోద్ కుమార్,తహశిల్దార్ చంద్రశేఖర్,సిఐ భాస్కర్,డిటి రాఘవేంద్ర,ఆర్ఐ ఆనంద్,విఆర్ఓలు భీమన్న గౌడ్, భీమన్న,శ్రీమఠం మేనేజర్ ఎస్‌కె శ్రీనివాసరావు, జోనల్ మేనేజర్ శ్రీపతి ఆచారి,అసిస్టెంట్ మేనేజర్ ఐపి నరసింహమూర్తి తదితరులు ఉన్నారు.



## విచ్చలవిడిగా పందుల స్వైరవిహారం..!

- ఎస్‌సి కాలనీలో పందులు రాజ్యమేలుతున్నాయి
- పందులను అరికట్టడంలో అధికారులు విఫలం
- సీజనల్ వ్యాధులతో ఎస్‌సి కాలనీవాసులు భయాందోళన

**తుగ్గలి,నవంబరు 8,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన తుగ్గలిలోని ఎస్‌సి కాలనీలో పందెల బెడద విపరీతంగా ఉందని కాలనీవాసులు అంటున్నారు. ఎస్‌సి కాలనీలో బడి,గుడి తేడా లేకుండ జననివాసలలో పందులు విచ్చలవిడిగా స్వైరవిహారం చేస్తున్నాయని అధికారుల దృష్టికి ఎస్‌సి కాలనీవాసులు తీసుకెళ్లినా అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తనట్లుగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం ఎస్‌సి కాలనీలో పారిశుద్ధ్య పనులు చేయడం లేదని,గ్రామంలో శానిటేషన్ పనులు,నీళ్ల ట్యాంకులను కూడ శుభ్రపరచడం లేదని పలువురు అధికారులపై తీవ్రంగా మండిపడుతున్నారు. దీంతో కాలనీలో రోగాల బారిన పడుతున్నామని వాపోయారు. విచ్చలవిడిగా సంచారం చేస్తున్న పందుల వల్ల తాము అనారోగ్యాల పాలవుతున్నామని అధికారుల దృష్టికి తీసుకెళ్లినా వారు పట్టించుకోకపోవడంతో ఎస్‌సి కాలనీలో అపరిశుభ్రత రోజురోజుకు పెరిగిపోయిందని, ఎస్‌సి కాలనీపై అధికారులకు ఎందుకు నిర్లక్ష్యం అంటూ పలువురు కాలనీవాసులు అధికారులను నిలదీస్తున్నారు. గ్రామంలో పారిశుద్ధ్య పనులు చేపట్టక మురికి కాలువల్లో చెత్తాచెదారం పేరుకుపోయి అపరిశుభ్రత రాజ్యమేలుతుందన్నారు.ఇప్పటికైనా అధికారులు ఎస్‌సి కాలనీలో పారిశుద్ధ్య పనులు చేపట్టి పందుల బెడద నుండి తమకు విముక్తి కలిగించాలని కాలనీవాసులు వేడుకుంటున్నారు.



# చింతలపల్లిలో డీపీఓ విచారణ

**- స్థలం విషయంలో ఇరువురి వాదనలను విన్న డీపీఓ**

**మిడుతూరు, నవంబర్08, ప్రభాతవార్త ;** మండలంలోని చింతలపల్లి గ్రామంలోని స్థల సమస్యకై డీపీఓ శ్రీనివాసులు మంగళవారం గ్రామ సచివాలయాన్ని సందర్శించారు. చింతలపల్లి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి స్థలాన్ని ఆక్రమించాడని అదే గ్రామానికి మరొక వ్యక్తి జిల్లా కేంద్రంలో ఫిర్యాదు చేశారు. దీనికి స్పందించిన డీపీఓ గ్రామానికి చేరుకుని మంగళవారం ఫిర్యాదుదారుడు సూచించిన స్థలాన్ని పరిశీలించారు. అనంతరం గ్రామ సచివాలయంలో ఫిర్యాదుదారుని, ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తుల వాదనలను విన్నారు. ఈ స్థలం మరుగుదొడ్డిదని, అది ఆక్రమణకు గురయ్యిందని, వెంటనే సమస్య పరిష్కరించాలని ఫిర్యాదుదారుడు పేర్కొన్నారు. ఈ స్థలం పూర్వం నుంచి తమకు సంక్రమించిందని, అందుకు సంబంధించిన ధ్రువపత్రాలతో ఇప్పటికే హైకోర్టును ఆశ్రయించామన్నారు. మీకు నేను రాతపూర్వకంగా ఇవ్వాలంటే నాకు నోటీసులు ఇస్తే రాసి ఇవ్వడానికి అభ్యంతరంలేదని ఆరోపణదారుడు పేర్కొన్నాడు. వాదనలను జిల్లా ఉన్నతాధికారికి నివేదిస్తామని డీపీఓ చెప్పారు. అదేవిధంగా గ్రామంలో రాజ్యాంగ పితామహుడు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలని ఎలీషాతో పాటు యువకులు వంద సంతకాల సేకరణతో వినతి పత్రం డీపీఓకి ఇచ్చారు. దీనిని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓపీఆర్‌డీ ఫకృద్దీన్, పంచాయతీ కార్యదర్శి నవీన్, అధికారులు పాల్గొన్నారు.



# 'వైసీపీ హాయంలో సంక్షేమ పథకాల జాతర - ఎమ్మెల్యే కాటసాని'



**తోళ్లమడుగు(కొలిమిగుండ్ల),నవంబరు 8, ప్రభాతవార్త :** వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత మునుపెన్నడూ లేని విధంగా గడప గడపకూ సంక్షేమ పథకాల జాతర కొనసాగుతోందని బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జిల్లా పరిషత్ చైర్మేన్ ఎర్రబోతుల పాపిరెడ్డి పెర్కొన్నారు. మంగళవారం మండలంలోని తోళ్లమడుగు, ఉమ్మాయిపల్లె గ్రామల్లో, ఆ గ్రామ సర్పంచ్‌లు మొలక రాజారెడ్డి, ఎస్.లక్ష్మీదేవి ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీ నేతలు సర్పంచ్‌లు, ఇతర వైసీపీ నాయకుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే, జడ్పీచైర్మేన్ గారికి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలోని ఇంటింటికీ తిరిగి ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలపై ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. పథకాలను అందని వారిని గుర్తించి, వారికి అందాల్సిన ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గడపకూ సంక్షేమ పథకాలు నేరుగా వారి వద్దకు చేర్చిన ఘనత ముఖ్యమంత్రి వైస్ జగన్‌మోహన్‌రెడ్డిదని ఎమ్మెల్యే కాటసాని పెర్కొన్నారు. పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత తమదేనన్నారు. ఎంపిడిఓ సుబ్బరాజు, లైన్ ఇన్‌స్పెక్టర్ జయానాయక్, వైసీపీ మండల కన్వీనర్ అంబటి గుర్విరెడ్డి, సర్పంచ్‌లు మొలక రాజారెడ్డి, ఎస్.లక్ష్మీదేవి, ఓబుల్‌రెడ్డి, వైస్ ఎంపిపి క్రిష్ణారెడ్డి, ఎర్రగుడి వెంకటేశ్వరరెడ్డి, కంబగిరిస్వామి, కోటపాడు ఈశ్వరరెడ్డి, మీర్జాపురం బాలహుశేనినాయుడు, బీగాల వెంకటసుబ్బయ్య, కుమార్, ఈశ్వరయ్య పలువురు వైసీపీ నాయకులు, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.


G.PULLAIAH COLLEGE OF ENGINEERING & TECHNOLOGY

GPCET

SPOT ADMISSION For Lateral Entry into II B.Tech

A few seats are available for admission into II B.Tech (Lateral Entry) in the branches of **CSE,CSE (AI), CSE (IoT), ECE, EEE, CIV, MEC** for the year 2022-23. Interested and Eligible Diploma holders may attend for admission on before 11-11-2022 in the college.

Date : 08-11-2022 Sd/- Secretary

RAVINDRA COLLEGE OF ENGINEERING FOR WOMEN

SPOT ADMISSION For Lateral Entry into II B.Tech

A few seats are available for admission into II B.Tech (Lateral Entry) in the branches of **CSE,CSE (AI), CSE (DS), ECE** for the year 2022-23. Interested and Eligible Diploma holders may attend for admission on before 11-11-2022 in the college.

Date : 08-11-2022 Sd/- Secretary

# 'అడుగు' అభివృద్ధికి 'ముందడుగు'



(మొదటి పేజీ తరువాయి)

ఈ రోడ్డును రూ.4కోట్ల 44 లక్షల నిధులతో చేపట్టి డివైడర్‌ను ఏర్పాటుచేసి పనులు పూర్తిచేసారు. ఈరోడ్డును ప్రారంభించేందుకు బుగ్గన 44వ నెంబర్ జాతీయ రహదారిపైవుండే రూరల్ పోలీస్‌స్టేషన్‌వద్దనుంచి కాలినడకన కదలివచ్చిన అభిమానులు, కార్యకర్తలు, జనసందోహంమద్య అట్టహాస, ఆర్భాటంగా ప్రారంభోత్సవం చేసారు. అక్కడినుంచి కెవిఎస్ ప్లాట్స్‌లో మున్సిపాల్టీ మరియు కుడాలు అభివృద్ధిచేసిన కొత్త పార్క్‌వరకు పాదయాత్రగా వచ్చి ప్రారంభించారు. బుగ్గనతోపాటు కుడా ఛైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి, వైస్‌ఛైర్మన్ ఐఎఎస్ ఆఫీసర్ భార్గవ్‌లుకూడా ఆయనతోపాటు కలిసి నడిచారు. కుడా పార్క్‌ను మున్సిపల్ ఛైర్మన్ సప్తశైల రాజేష్ ప్రారంభించారు. అంతకుముందు ఉడుములపాడు గ్రామ పరిదిలోకి వచ్చే దత్తనగర్‌వద్ద మోడల్‌స్కూల్ రోడ్డును మంత్రి బుగ్గన ప్రారంభించారు. దత్తనగర్ నుంచి ఎపి రెసిడెన్సియల్ స్కూల్ మీదుగా మోడల్‌స్కూల్‌వరకు పాదయాత్రచేస్తూ అక్కడ ఎదురైన విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఉడుముల పాడు గ్రామస్థులు పాదయాత్రలో బుగ్గనతో సమస్యలను ఏకరువుపెట్టారు. కొన్నింటిని అక్కడేవున్న ఎంఇఓ ప్రభాకర్‌ను పిలిచి సమస్యపై బుగ్గన చర్చించి పరిష్కరిస్తానన్నారు. అనంతరం మోడల్‌స్కూల్ ప్రాంగణం అంతాకూడా గుంతలమయమైన దారినిచూపి దానిని సరిదిద్దేందుకు ప్రతిపాదనలు పంపాలని మంత్రి సూచించారు.

**కదలివచ్చిన జనసందోహంతో బుగ్గన కాలినడక:** పట్టణంలో బుగ్గన పాదయాత్రలో జనం పెద్దఎత్తున పాల్గొన్నారు. మున్సిపల్ కౌన్సిలర్లు, ఐకెపిశాఖ సమన్వయంతో మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొనడం విశేషం. అడగడుగున జనంకు అభివాదం చేస్తూ మంత్రి పాదయాత్ర హోరెత్తె పాటలమద్య ఉత్సాహంగా సాగింది. పాదయాత్ర అనంతరం ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి ఉంగరానిగుండ్ల రామక్రిష్ణ, అర్జున్‌ల నివాసంలో మంత్రి బుగ్గన అధికారులతో అభివృద్ధిపై చర్చించారు. కుడా ఛైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి, వైస్‌ఛైర్మన్ భార్గవ్‌లతో రోడ్‌మ్యాప్ ఆదారంగా మంత్రి బుగ్గన చర్చించారు. ఈ సందర్భంగా కర్నూలులో చేపట్టాల్సిన కుడా పనులనుకూడా ఈ సందర్భంగా వారు చర్చించారు. కార్యక్రమంలో బుగ్గన వెంట ఎపి మీట్ కార్పోరేషన్ స్టేట్ ఛైర్మన్ శ్రీరాములు, ఎపిఐఐసి స్టేట్ డైరెక్టర్ మల్రి గోవిందరాజ్, స్థానిక డోన్ ఎంపిపి రేగటి రాజశేఖర్‌రెడ్డి, జడ్పీటిసి బద్దల రాజ్‌కుమార్, మార్కెట్‌యార్డు మాజీ ఛైర్మన్ రామచంద్రుడు, మున్సిపల్ ఛైర్మన్ రాజేష్, వైస్ ఛైర్మన్ జాకీర్‌హుస్సేన్, కౌన్సిలర్లు మల్లికార్జున రెడ్డి, టిఇ దినేష్‌గౌడ, మహేశ్వరరెడ్డి, జనార్ధన్, ఆర్ ట రమణ, దారా హరినాథరెడ్డి, కాలేసా, నాగరాజు, అశోక్, కురుకుంద హరిప్రకాష్, కటిక వేణు, వైకాపా సీనియర్ నాయకులు నాగభూషణంరెడ్డి, శీలం భాస్కర్‌నాయుడు, కొత్తకోట శ్రీనివాస్, కోట్ల యోగానందరెడ్డి, మల్యాల శ్రీనివాసరెడ్డి, నేరెడుచెర్ల వెంకటేశ్వర్లు, పటేల్, ఆయా వార్డుల నాయకులు కొండపేట డీలర్ క్రిష్ణ, పురుషోత్తం, రంగస్వామి, వ్యాపారవేత్తలు ఎస్ఎల్ మధు, ఉంగరానిగుండ్ల రామక్రిష్ణ, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి గ్రామంలో పనులు చేపట్టి వలసలను నివారించండి

– డ్వామా పిడి అమర్‌నాథ్‌రెడ్డి



**వెల్దుర్తి,నవంబర్8,ప్రభాతవార్త :** ప్రతి గ్రామంలో ఉపాధిహామీ పనులు చేపట్టి వలసలను నివారించాలని డ్వామా పిడి అమర్‌నాథ్‌రెడ్డి ఉపాధిసిబ్బందిని ఆదేశించారు.మండలంలోని సూదేపల్లి గ్రామపంచాయతీ పరిధిలో గల గుంటుపల్లి గ్రామంలో మంగళవారం పండ్లతోటలను పిడి ఏపిఓ రాజునాయక్‌తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడారు.సకాలంలో బిల్లులు వస్తున్నాయా అని తెలుసుకున్నారు.ఉపాధిహామీ పథకం కింద పండ్లతోటలు పెంచుకుంటే ప్రభుత్వం నుంచి వచ్చే రాయితీలన్నీ వర్తిస్తాయన్నారు.రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏపిఓ రాజునాయక్,ఇంచార్జ్ ఇసి రాజశేఖర్,టిఏ మాణిక్యం,ఎఫ్ఏ,తదితరులు పాల్గొన్నారు.

## సైబర్‌నేరాలపై కళాజాతబృందంచే అవగాహన

**వెల్దుర్తి,నవంబర్,ప్రభాతవార్త :** మండల పరిధిలోని నర్సాపురం గ్రామంలో సైబర్‌నేరాలపై కళాజాతబృందంచే మంగళవారం వెల్దుర్తి ఏపిజిబి బ్యాంక్ మేనేజర్ విజయభాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆంధ్రప్రగతి జాతీయ సమగ్ర అవగాహన కార్యక్రమం నిర్వహించారు.సైబర్‌నేరాల గురించి టోల్‌ఫ్రీ నెంబర్1930,రిజర్వ్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా అంబుడ్స్‌మెన్ టోల్‌ఫ్రీ నెంబర్14448కు ఫోన్ చేయాలన్నారు. అదేవిధంగా ఇన్సూరెన్స్ పథకాల గురించి గ్రామప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో ఏపిజిబి రీజనల్ అధికారి కార్తీక్,మేనేజర్ విజయభాస్కర్‌రెడ్డి,ఫీల్డుఆఫీసర్ లింగన్న,సిబ్బంది హరి,ఎం.వి.రూరల్ ఫోక్ ఆర్ట్ ఆర్గనైజేషన్ కళాజాత బృందం టీం సభ్యులు విజయ్,రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## నేడు మున్సిఫ్ కోర్టులో న్యాయసేవ దినోత్సవం

**బనగానపల్లెరూరల్,నవంబర్8,ప్రభాతవార్త:** చట్టం,న్యాయం వీటికి సంబంధించిన విషయాల పై ప్రతిఒక్కరికి అవగాహన కల్పించేందుకు ఈనెల 9వ తేది బుధవారం న్యాయసేవ దినోత్సవం నిర్వహించనున్నట్లు బనగానపల్లె జూనియర్ సివిల్ జడ్జి మరియు లీగల్‌సెల్ అథారిటీ ఛైర్మన్ జె.కిశోర్ కుమార్ మంగళవారం తెలిపారు.1987లో న్యాయసేవాధికార సంస్థల చట్టం తీసుకువచ్చారని,1995 నవంబర్ 9న ఇది అమలులోకి వచ్చిందని ఆయన తెలిపారు.అప్పటి నుండి నవంబర్ 9వ తేదిన జాతీయ న్యాయసేవ దినోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అన్ని వర్గాల వారు ఉచిత న్యాయసహాయాన్ని ఈ చట్టం ద్వారా పొందవచ్చని స్పష్టం చేశారు.దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం ఉదయం 10గంటలకు స్థానిక కోర్టు ఆవరణం నుండి పెట్రోల్‌బంకు సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహిస్తామని ఇందులో న్యాయవాదులు పాల్గొనాలని బార్ అసోసియేషన్ అధ్యక్ష,కార్యదర్శులు టి.ఆర్.జగన్నాథరెడ్డి మరియు నరసింహారెడ్డిలు తెలిపారు.ర్యాలీ అనంతరం కోర్టు హాల్‌లో సమావేశం ఉంటుందని వారు తెలిపారు.

## వైఎస్సార్ బీమా కింద రూ.10వేల తక్షణ ఆర్థిక సహాయం

**బేతంచెర్ల,నవంబర్8,ప్రభాతవార్త:** మండల పరిధిలోని నాగమల్లకొండ గ్రామానికి చెందిన మాధవస్వామి కుటుంబానికి వైఎస్సార్ బీమా కింద మంగళవారం సర్పంచ్ ప్రమీలమ్మ,కార్యదర్శి రంగస్వామి తక్షణ ఆర్థిక సహాయం కింద రూ.10వేలను అందజేశారు.మాధవస్వామి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో వైఎస్సార్ బీమా ద్వారా వచ్చే మొత్తంలో ముందుగా ఈ రూ.10వేలను అందజేసినట్లు సర్పంచ్ తెలిపారు.వైకాపా నాయకులు శ్రీనాథరెడ్డి,భరత్ కుమార్‌రెడ్డి,సూర్యప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి శ్రీ చౌడేశ్వరిమాత దీక్షల స్వీకరణ



**బనగానపల్లెరూరల్,నవంబర్8,ప్రభాతవార్త:** మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరిమాత దీక్షల స్వీకరణ కార్యక్రమం ఈనెల 9వ తేది బుధవారం నుండి మొదలుకానున్నాయని ఆలయ ఈవో విఎల్ఎన్ రామానుజన్ తెలిపారు.మండలకాల దీక్షలు ప్రతి ఏటా మాదిరిగానే కార్తీక పౌర్ణమి రోజు నుండి స్వీకరింపజేయాలని దేవాదాయ శాఖ ఈవో విఎల్ఎన్ రామానుజన్ నిర్ణయించారు.అయితే చంద్రగ్రహణం కారణంగా 8వ తేది పొందవలసిన దీక్షలు 9వ తేదికి మార్పు చేయాల్సి వచ్చిందని ఆయన తెలిపారు.అర్ధ మండల దీక్షలు ఈనెల 29వ తేదిన ఏకాదశజ్నికా దీక్షలు డిసెంబర్ 9వ తేదిన భక్తులు స్వీకరించనున్నట్లు ఈవో తెలిపారు.దీక్షల విరమణ మరియు పూర్ణాహుతి కార్యక్రమం డిసెంబర్ 21వ తేదిన జరుగుతుందని తెలిపారు.దీక్షల విరమణ సందర్భంగా డిసెంబర్ నెల 19,20,21వ తేదిలలో చండీ హోమం నిర్వహించడం జరుగుతుందని ఈవో తెలియజేశారు.ఈ దీక్షల స్వీకరణ చాలా సంవత్సరాల నుండి కొనసాగుతూ వస్తుందన్నారు.బనగానపల్లె ప్రాంత ప్రజలు,ఆంధ్రప్రదేశ్‌కు చెందినవారే కాక మహారాష్ట్ర,కర్నాటక ప్రాంతాల్లో కూడా భక్తులు శ్రీ చౌడేశ్వరిమాత దీక్షలను 9వ తేది బుధవారం స్వీకరించనున్నారని ఈవో తెలియజేశారు.నందవరం శ్రీ చౌడేశ్వరిమాత ఆలయం వద్ద కూడా భక్తుల దీక్షల స్వీకరణకు తగు ఏర్పాట్లు చేసినట్లు ఈవో రామానుజన్ తెలిపారు.

## ప్రతి రోజు స్పందన కార్యక్రమం నిర్వహించాలి



**గోనెగండ్ల నవంబరు 8 ప్రభాతవార్త :** గ్రామ సచివాలయాల్లోని ఉద్యోగులు ప్రతి రోజు సాయంత్రం 3 గంటల నుంచి 5గంటల వరకు స్పందన కార్యక్రమం నిర్వహించాలని జెడ్పీ సీఈవో నాసరరెడ్డి అన్నారు.మంగళవారం మండల పరిధిలోని హెచ్ కైరవాడి గ్రామంలో ఉన్న రెండు సచివాలయాలను ఆయన తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు.ఉద్యోగులతో మాట్లాడారు.ప్రజా సమస్యలను ఎప్పటి కప్పుడు పరిష్కరించాలని కోరారు.ప్రతి రోజు సాయంత్రం ఐదు గంటల వరకు విధులు నిర్వహించాలన్నారు.ప్రతి ఉద్యోగి మయోమెట్రిక్ ఉపయోగించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్,కార్యదర్శి వెంకటేశ్వర్లు సిబ్బంది పాల్గొన్నారు.

## నేటి నుంచి 11 వరకు కన్జర్వేటర్ ఫారెస్టు పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

**నంద్యాల విద్య, నవంబరు 8, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లాలోని ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ కమిషన్ ద్వారా అసిస్టెంట్ కన్జర్వేటర్ ఫారెస్టు పరీక్షలకు నోటిఫికేషన్ నం.04/22కు సంబంధించి ఏర్పాట్లను పూర్తిచేసినట్లు డిఆర్వో మల్లిఖార్జున కలెక్టరేట్ అడ్మిస్ట్రేటివ్ అధికారి శ్రీనివాసులు తెలిపారు. జిల్లాలో 120 మంది పరీక్షలకు హాజరవుతారని పేర్కొన్నారు. ఈనెల 9 నుంచి 11వ తేది వరకు నిర్వహించే పరీక్షలకు మంగళవారం డిఆర్వో కార్యాలయంలో అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. పరీక్ష నిర్వహణకై సూచనలు ఇచ్చారు.ఎపిపిఎస్‌సి సెక్షన్ అధికారి వెంకటరమణతో పాటు లైజర్ అఫీసర్లు పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్లు, పోలీస్, ఎలక్ట్రిసిటి, వైద్య, ఆరోగ్యం, ఎపీఆర్టీసి వంటి అధికారులతో సమావేశం నిర్వహించారు. పరీక్ష సమయం ఉదయం 9.30 నుంచి 12 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 గంటల నుంచి 5 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తారు. పరీక్షలు అన్‌లైన్‌లో జరుగుతాయి. జిల్లాలో పరీక్షలకు హాజరయ్యేవారు నంద్యాల అయ్యలూరుమెట్ట వద్ద ఉన్న ఎస్వీఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో, రెండవ సెంటరు నంద్యాల్లోని మున్సిపల్ టౌన్ దగ్గరలో ఉన్న శ్రీరామకృష్ణ డిగ్రీ, పిజి కళాశాలల యందు పరీక్ష కేంద్రాలను ఏర్పానటు చేసినట్లు తెలిపారు. పరీక్షలకు సకాలంలో హాజరుకావాలని పరీక్షలకు హాజరయ్యేవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## చిన్నారులను కాపాడిన ఐసిడిఎస్



**నంద్యాల హాస్పటల్, నవంబరు 8, ప్రభాతవార్త:** దేవనగర్‌లో అంగన్‌వాడి సెంటర్2 పరిధిలో సవతి తల్లి చిత్రహింసల నుండి శనివారం ఇద్దరు చిన్నారులను కాపాడి ఆళ్లగడ్డ చిల్డ్రన్స్‌హోమ్‌కు తరలించడం జరిగింది. వారం రోజుల క్రిందట అపరిచిత వ్యక్తి పిడి ఐసిడిస్ లీలావతికి ఫోన్ ద్వారా సవతితల్లి చిత్ర హింసల గురించి తెలియజేయడం జరిగింది. చిన్నారులను పరిశీలించిన పిడి మూడవ పట్టణ పోలీస్‌స్టేషన్ వారికి సిడిపిఓ చంద్రకళకు, ఎస్‌బిసిసి విజయ్‌కుమార్, డిసిపిఎం వారికి తెలియజేయడం జరిగింది. చిన్నారుల గృహానికి చేరి చిన్నారులను సవతితల్లి నుండి రక్షించి ఆళ్లగడ్డలోని చిల్డ్రన్స్‌హోమ్స్‌కు డిసిపిఎం నాగేశ్వర్‌రావుతో పంపించడం జరిగిందన్నారు.

## పంటపొలాలను దౌర్జన్యంగా దున్నేశారు

- రూ.10లక్షలు ఆస్తినష్టం
- జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకెళ్తాం
- ఎమ్మార్పీఎస్ ఆలూరు తాలుకా అధ్యక్షుడు కత్తి రామాంజనేయులు



**చిప్పగిరి,నవంబరు 8,ప్రభాతవార్త** మండల కేంద్రమైన చిప్పగిరిలో గోపి అనే రైతు సాగుచేసిన పత్తి,వేరుశనగ పంటలను రాత్రికి రాత్రి ట్రాక్టర్లతో దున్ని నాశనం చేసిన సంఘటన చోటు చేసుకుంది. చిప్పగిరి గ్రామానికి చెందిన గారింటి గోపి,గారింటి జాన్,గారింటి రామదాసులకు సంబంధించి పొలాలు అదే గ్రామానికి చెందిన కురువ రంగన్న అతని కుమారుల మద్య ఐదేళ్ల నుండి పొలం తగాదాలు జరుగుతున్నాయి. అయితే గోపి హైకోర్టును ఆశ్రయించి న్యాయం చేయాలని కోరారు. ఈ నేపథ్యంలో ఆదివారం అర్థరాత్రి గోపి పొలాలను ట్రాక్టర్ల ద్వారా దున్ని నాశనం చేశారని గారింటి గోపి మరియు కుటుంబ సభ్యులు చిప్పగిరి పోలీస్‌స్టేషన్‌లో ఆశ్రయించారు. దీంతో చిప్పగిరి ఎస్ఐ మల్లికార్జున పొలానికి పొలానికి వెళ్లి పంటలను పరిశీలించి ట్రాక్టర్ల ద్వారా దున్ని నాశనం చేసిన దృశ్యాన్ని పరిశీలించి కేసు నమోదు చేసినట్లు గోపి విలేకర్లకు తెలిపారు. మంగళవారం ఎమ్మార్పీఎస్ ఆలూరు తాలుకా అధ్యక్షుడు కత్తి రామాంజనేయులు,మండల అధ్యక్షులు ఎల్లప్ప తదితరులు దళితుల పంటపొలాలను ట్రాక్టర్ల ద్వారా దున్ని నాశనం చేసిన వాటిని పరిశీలించారు. అనంతరం విలేకర్లతో దళిత నాయకులు మాట్లాడుతూ చట్టవిరుద్ధంగా హైకోర్టు ఆదేశాలను దిక్కరించి దౌర్జన్యంగా పంటలను నాశనం చేయడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. గోపికి దాదాపు రూ.10లక్షలు ఆస్తినష్టం జరిగిందని ఆరోపించారు. దళితులకు జరిగిన సంఘటనను జిల్లా ఎస్పీ దృష్టికి,రాష్ట్ర నాయకుల సమక్షంలో తీసుకెళ్తున్నట్లు తెలిపారు.

## యువకుడు అదృశ్యం



**దేవనకొండ,నవంబరు 8,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన దేవనకొండ గ్రామానికి చెందిన ఎర్రగోటి శేఖన్న కుమారుడు శేఖర్ అనే యువకుడు అదృశ్యమైనట్లు మంగళవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడమైంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు ఆదోని రైల్వే స్టేషన్‌లో అన్నదమ్ములతో చిన్నపాటి సమస్య చేసుకుని బయటికి వెళ్లిన వ్యక్తి గత పది రోజులుగా ఇంటికి తిరిగి రాకపోవడంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు అనుమానం ఉన్న చోట వెతికినప్పటికీ ఫలితం లేదని కాబట్టి ఈ విషయంపై స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశామన్నారు. యువకుడి ఆచూకి తెలిసిన వారు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో మరియు 9059865436,9848048955ను సంప్రదించాలని సూచించారు.

## మనబడి నాడు - నేడు పనులు త్వరితగతిన పూర్తిచేయాలి

**పగిడ్యాల, నవంబరు 8,ప్రభాతవార్త :** నంద్యాల జిల్లా కలెక్టరు అదేశాలమేరకు మంగళవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో గ్రామసచివాలయం, ఇంజనీరింగ్‌సహాయకులతో మన బడి నాడు - నేడుగృనిర్మాణాలు గ్రామీణ పథకంపై సమీక్షాసమావేశం ఎంపిడిఓ బివి.రమణ నిర్వహించారు. ఈసందర్భంగా అయనమాట్లాడుతూ మన బడి నాడు - నేడు పనులతోపాటు గృహనిర్మాణంపనులు వేగవంతం చేయాలనీ ఎంపిడిఓ బివి.రమణ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ సుభాన్, ఎఇ వెంకటేశ్వర్లు, హైసింగ్ ఎఇ జ్యోతి, ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లు, సచివాలయ సిబ్బంది పాపల్గొన్నారు.

## ఉపాధి పనులపై బహిరంగ చర్చావేదిక

**తుగ్గలి,నవంబరు 8,ప్రభాతవార్త :** మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో 15,16వ విడతకు సంబంధించి ఉపాధి హామీ పనులపై ఈ నెల 15న బహిరంగ చర్చా వేదికను మండల కేంద్రమైన తుగ్గలిలో శ్రీశక్తి భవన ఆవరణలో నిర్వహించడం జరుగుతుందని ఏపిఓ రామకృష్ణ తెలిపారు. కావున ఈ సమావేశానికి ప్రజాప్రతినిధులు సంబంధిత అధికారులు,ఉపాధి కూలీలందరు హాజరు కావాలని కోరారు.

## విద్యుత్‌శాఖ సిబ్బందితో ఏడీఏ సమావేశం



**గడివేముల, నవంబర్08, ప్రభాతవార్త ;** మండలకేంద్రమైన గడివేములలోని స్థానిక విద్యుత్‌శాఖ కార్యాలయంలో ఏడీఏ సతీష్‌కుమార్, ఏఈ రంగరాజన్ ఆధ్వర్యంలో విద్యుత్‌శాఖ సిబ్బందితో మంగళవారంనాడు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడీఏ సతీష్‌కుమార్ మాట్లాడుతూ ఎలక్ట్రికల్ యాక్సిడెంట్స్ కాకుండా, లైన్ తెగకుండా, లైన్‌లో ఎటువంటి అంతరాయం ఏర్పడకుండా సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. మండలంలోని అన్ని గ్రామాల ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో 200 యూనిట్ల కన్నా ఎక్కువ విద్యుత్ వినియోగించే వారి వద్ద నుంచి కరెంట్ బిల్ వసూలు చేయాలని ఆదేశించారు. అలాగే ఏఈ రంగరాజన్ మాట్లాడుతూ త్వరలోనే విద్యుత్‌పై ప్రజల్లో అవగాహన కార్యక్రమం నిర్వహిస్తామని, ట్రాన్స్‌ఫార్మర్లకు దూరంగా ఉండాలని, కాలనీల్లో, గ్రామాల్లో ఏదైనా విద్యుత్ సమస్యలు వచ్చినప్పుడు తమ దృష్టికి తీసుకురావాలన్నారు. వెంటనే విద్యుత్ సిబ్బంది దానిని పరిష్కరిస్తారన్నారు. ఈ సమావేశంలో లైన్ ఇన్‌స్పెక్టర్ శ్రీమన్నారాయణ, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎకరాకు రూ.50 వేలు నష్టపరిహారం చెల్లించాలి

– ఏపీ రైతుసంఘం ఆధ్వర్యంలో 10న కలెక్టరేట్ ముందు ధర్నా



**ఓర్వకల్, నవంబర్08, ప్రభాతవార్త ;** నకిలీ విత్తనాల వల్ల నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.50 వేలు నష్టపరిహారం చెల్లించాలని ఏపీ రైతుసంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం ఏపీ రైతుసంఘం ఆధ్వర్యంలో ఓర్వకల్, తిప్పాయపల్లె, శకునాల, బ్రాహ్మణపల్లెలో నకిలీ పత్తి విత్తనాల వల్ల నష్టపోయిన పత్తి పొలాలను రైతు సంఘం బృందం పరిశీలించింది. ఈ సందర్భంగావ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి బి.నాగన్న, రైతుసంఘం నాయకులు రామకృష్ణారెడ్డి, ఏపీ రైతుసంఘం మండల అధ్యక్షులు బి.చంద్రబాబునాయుడు, రైతు సంఘం ఒడల సహాయ కార్యదర్శి ఎస్.మధుసూదన్, నాయకులు మాసుంబాషా, సలాంబాషాలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నకిలీ పత్తి విత్తనాలను ప్రయివేట్ కంపెనీలు యథేచ్ఛగా రైతులకు అమ్మి కోట్ల రూపాయలు కొల్లగొడుతున్నారని, రైతులు మాత్రం పత్తి పంటవేసి అప్పులు చేసిదివాలా తీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కంపెనీలపైన గతేడాది ఉన్నతాధికారుల దృష్టికి అనేకసార్లు తీసుకెళ్లి కంపెనీలపైన చర్యలు తీసుకోవాలని పెద్ద ఎత్తున ఆందోళన చేయడం జరిగిందన్నారు. అయినా ప్రభుత్వం కంపెనీలపైన చర్యలు తీసుకోకపోవడంతో ఈ యేడాది కూడా పెద్ద ఎత్తున నకిలీ పత్తి విత్తనాలు వివిధ రాష్ట్రాల నుంచి ప్రాంతా నుంచి తెచ్చి జిల్లాలో యథేచ్ఛగా రైతులకు అమ్మారన్నారు. ఒక ఓర్వకల్ మంలంలోనే ఓర్వకల్ నన్నూరు, గుట్టపాడు, కొంతలపాడు, హుసేనాపురం, కనపడకల, తిప్పాయపల్లె, శకునాల, బ్రాహ్మణపల్లి గ్రామాల్లో పది వే ఎకరాల పత్తి పంటలను సాగు చేశారని, ఇలా జిల్లావ్యాప్తంగా లక్షలాది ఎకరాల్లో రైతులు విత్తనాలను ఆనటి మోసపోయారన్నారు. ఈనెల 10వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నకిలీ పత్తి విత్తనాల వల్ల నష్టపోయిన రైతులతో రైతుసంఘం ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేపడుతున్నామన్నారు. పెద్ద ఎత్తున ధర్నాలో రైతులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయం మూసివేత



**పాణ్యం, నవంబర్08, ప్రభాతవార్త ;** మండలంలోని ఎస్.కొత్తూరు గ్రామంలో వెలిసిన సుబ్రహ్మణ్యేశ్వరస్వామి దేవస్థానంకు రాహు గ్రస్త గ్రస్తోదయ చంద్రగ్రహణం సందర్భంగా మూసి వేయడం జరుగుతుందని ఆలయ కార్యనిర్వహణాధికారి రామకృష్ణ, ప్రధాన అర్చకులు నారాయణస్వామి, సురేష్‌స్వామి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రహణకాలం ఉదయం 6;30 గంటల నుంచి బుధవారం ఉదయం 6 గంటల వరకు మూసి వేయడం జరుగుతుందన్నారు. తిరిగి గ్రహణానంతరం ఆలయాన్ని శుభ్రం చేసి సంప్రోక్షణ కార్యక్రమాలు అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించడం జరుగుతుందన్నారు.

## 'మార్మోగిన వెర్రిగోవిందస్వామి నామస్మరణ..'



**తిమ్మనాయినిపేట(కొలిమిగుండ్ల), నవంబరు 8, ప్రభాతవార్త :** విశ్వప్రపంచ సృష్టి వికార సమ్మునీంద్రులైన శ్రీ వెర్రిగోవింద స్వామి నామస్మరణతో మండలంలోని తిమ్మనాయినిపేట గ్రామం మారుమోగింది. మంగళవారం స్వామివారి 266వ అరాధన మహోత్సవాలు దేవాదయ, అలయకమిటి అధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. పూర్వజన్మమున వేదవ్యాసుడైన వెర్రిగోవింద స్వామి గ్రామంలో నివసిస్తూ క్రీ.శ.1757 సంవత్సరం జీవసమాధి చెందారు. అప్పటి నుండి గ్రామస్థులు ప్రతి ఏడాది స్వామివారి అరాధనా మహోత్సవాలను వైభవంగా నిర్వహిస్తూ వస్తున్నారు. కిక్కిరిసిన భక్తజన సందోహం మధ్య శ్రీ వెర్రిగోవింద స్వామివారికి పంచామృతాభిషేకము, అకుపూజ, విశేష పూజలు నిర్వహించారు. భక్తులకు స్వామివారి దర్శనానంతరం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ కాటసాని రామిరెడ్డి, జడ్పీటీసీ ఎర్రబోతుల ఉదయ్‌బాస్కరరెడ్డి, అంబటి గుర్విరెడ్డి, కామిని తిమ్మారెడ్డి తదితరులు స్వామివారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. మరోవైపు రాష్ట్ర థాయ్ బాక్సింగ్ ఛైర్మేన్ బీసీ ఇందిరమ్మ, పలువురు టిడిపి నాయకులు ఉత్సవాల్లో పాల్గొని, స్వామి వారికి పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని మంగళవాయిద్యాలు, భాణాసంచా వెలుగుల మధ్య గ్రామ పుర వీధుల గుండా వైభవంగా గ్రామోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక భజన, హరినామ సంకీర్తన కార్యక్రమాలు భక్తులను విశేషంగా అకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అలయకమిటి సభ్యులు గోవిందస్వామి, అర్యవైశ్య సంఘం నాయకులు, గ్రామపెద్దలు, జిల్లాతో పాటు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

## తండ్రి మందలించాడని యువకుడి ఆత్మహత్య



(ఫైల్‌ఫోటో)

**చిప్పగిరి,నవంబరు 8,ప్రభాతవార్త :** మండల పరిధిలోని రామదుర్గం గ్రామంలో సోమవారం రాత్రి బోయ శేఖర్ అనే యువకుడు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. గ్రామస్తులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు రామదుర్గం గ్రామానికి చెందిన బోయ నాగరాజు కుమారుడు బోయ శేఖర్(16)తన తండ్రి మందలించాడని యువకుడు నిన్న రాత్రి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. ఇతనికి మతిస్థిమితం సరిగా ఉండేది కాదని గ్రామస్తులు తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని గుంతకల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు.

## సచివాలయం గ్రామసభ

**హొళగుంద,నవంబరు 8,ప్రభాతవార్త :** మండల పరిధిలోని గజ్జహళ్లి గ్రామంలోని గ్రామ సచివాలయంలో సర్పంచ్ ఆరుబట్ల నాగమ్మ అధ్యక్షతన జలజీవన్ మిషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ మనోహర్,జలజీవన్ మిషన్ ఐఎస్ఏ టీం స్వర్ణలత,శివ,పంచాయతీ సెక్రటరీ నాగశేషులు,సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ హేమలత,ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఉదయ్,అంగన్‌వాడి టీచర్స్, ఆశా వర్కర్లు,పొదుపులక్ష్మి లీడర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ మనోహర్ మాట్లాడుతూ జలజీవన్ మిషన్ కార్యక్రమంలో భాగంగా ఊరిలో ప్రతి ఇంటికి మంచినీటి కొళాయిలు అందించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యమన్నారు. గ్రామంలో ప్రతిఒక్కరు స్వచ్ఛభారత్ పాటించాలన్నారు. గ్రామం పరిశుభ్రంగా ఉంచుకుంటే మలేరియా,డెంగ్యూ,టైఫాయిడ్ తదితర విష జ్వరాల గురించి మనల్ని మనం కాపాడుకోవచ్చని వారన్నారు. గ్రామంలో తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, సర్పంచ్ తనయుడు గిరిమల్ల,దాసరి రాము,బజారి,దస్తగిరి,మహదేవ, గ్రామవాలంటరీలు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలోని అన్ని వార్డులలో అభివృద్ధి పనులు చేపడుతాం



**నందికొట్కూరు,నవంబర్ 8,ప్రభాతవార్త:** పట్టణంలోని అన్ని వార్డులలో అభివృద్ధి పనులు చేపడుతామని అందుకు ప్రణాళికలు సిద్ధం చేయమని అధికారులను ఆదేశించామని మున్సిపల్ ఛైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మున్సిపాల్టి పరిధిలోని 12,13,14,27 వార్డులలో కమీషనర్ కిషోర్‌తో కలిసి పర్యటించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు వార్డులలో రోడ్లు, డ్రైనేజీల సమస్యలు ఉన్నాయని వాటి కొరకు రూ.2.87 కోట్లతో అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో యం.సమీరాభాను. లాలుప్రసాద్, పి.శాంతకుమారి, వైకాపా నాయకులు పి.రమేష్, అశోక్, మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ దరఖాస్తులు పరిశీలిస్తున్న తహశీల్దార్

**పత్తికొండ,నవంబరు 8,ప్రభాతవార్త :** పట్టభద్రులు ఎమ్మెల్సీ ఓటుకు నమోదు చేసుకున్న దరఖాస్తులను తహశీల్దార్ విష్ణుప్రసాద్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కింది స్థాయి అధికారులు కూడ దరఖాస్తు వారి ఇంటికి వెళ్లి అభ్యర్థుల సర్టిఫికేట్లు వెరిఫికేషన్ చేయాలని సూచించారు.

## పుడ్‌ప్రాసెస్‌యూనిట్‌ను పరిశీలించిన డిఆర్‌డిఏ పిడి శ్రీధర్‌రెడ్డి

**పగిడ్యాల, నవంబరు 8,ప్రభాతవార్త :** పగిడ్యాల మండలం నెహ్రూనగర్‌లో మంగళవారం సాయంత్రం డిఆర్‌డిఏ పిడి శ్రీధర్‌రెడ్డి పుడ్‌ప్రాసెస్ యూనిట్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా పిడి మాట్లాడుతూ పిఎంఎఫ్ఎంఇ కింద మండలంలో యూనియన్‌బ్యాంకు పరిధిలో 2యూనినట్లు, ఇండియన్‌బ్యాంకు పరిధిలో 1యూనిట్ చేయడం జరిగిందన్నారు. ఈ పథకం కింద యూనిట్ విలువ లక్షరూపాయలు, రూ. 35వేలు సబ్సిడి వుంటుందనీ, సంఘంలోని సభ్యులు రుణం తీసుకుని యూనిట్ స్థాపించి కుటుంబానికి కనీసం అదనంగా అధాయం రూ. 2వేలు సంపాధించాలన్నారు. మండల సమాఖ్యలోని సంఘాలు బ్యాంకు రుణాలు తీసుకుని క్రమం తప్పకుండా తిరిగి తెలిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్‌బ్యాంకు మేనేజరు వెంకటసుబ్బయ్య, ఎపిఎం శ్రీనివాసులు, ఏరియా కోఆర్డినేటర్ కల్పలత, సిసిలు పాల్గొన్నారు.



## 30 అడుగుల అమ్మవారి స్వరూపం అవిష్కరణ



**నంద్యాల, నవంబరు 8, ప్రభాతవార్త:** హిందువుల శక్తి స్వరూపిని అయిన అమ్మవారిని వివిధ రూపాల్లో కొలుస్తారు. శ్రీచక్ర బిందురూపిని జగన్మాత శ్రీలలితాంబిక అమ్మవారు నివాసం ఉండే పవిత్ర ప్రదేశం మణి ద్వీపమని, 14 లోకాలు, సర్వలోకం ఆమెలో కొలువై ఉన్నారని హిందువుల నమ్మకంగా భావిస్తారని రామాయలంలోని కార్తీక పౌర్ణమి వేడుకల్లో నిర్వాహకులు, పూజారులు పేర్కొన్నారు. కమిటీ నిర్వాహకులు సముద్రాల సూరయ్య, మధుసూధన్‌రావు, దేవరశెట్టి శ్రీనివాస్, గురుప్రసాద్‌ల అధ్వర్యంలో రామాలయంలో శ్రీభగత్‌సేవా సమాజ్ అధ్వర్యంలో ధార్మిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్తీకపౌర్ణమి నాడు జరిగిన సహస్ర దీపాలంకరణ జరిగిన పూజలో మని ద్వీపవర్ణన అలంకరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. అశేషజనవాహిని మధ్య కన్నులపండువగా ఈకార్యక్రమం నిర్వహించారు. మణిద్వీప వర్ణన అలంకరణ ప్రాముఖ్యం ఏమాత్రం తగ్గకుండా ఎంతో వ్యయప్రయాసాలతో అనేక వస్తువులను సమీకరించి 30 అడుగుల అమ్మవారి స్వరూపాన్ని అవిష్కరించారు. భక్తులు అధ్యాత్మిక ఆనందంతో పరవశించిపోయారు. భక్తిశ్రద్ధలతో జ్వాలాతోరణం మునుపెన్నడు లేవిధంగా కార్యక్రమం భక్తుల హర్షధ్వానాలతో జరిగింది. ఎలోటు లేకుండా పాలకవర్గం అందరు వారి బాధ్యతలను భక్తిశ్రద్దలతో నిర్వహించారు.

## దస్తగిరి స్వాములకు ప్రత్యేక ఫాతేహాలు చేసిన మాజీ ఎమ్మెల్యే బీవీ



**గోనెగండ్ల నవంబరు 8 ప్రభాతవార్త :** మండల పరిధిలోని కులుమాల గ్రామంలో మంగళవారం దస్తగిరి స్వాముల ఉరుసు మహోత్సవంను భక్తులు ఘనంగా నిర్వహించారు. ఉరుసు సందర్భంగా భక్తులు భక్తి శ్రద్ధలతో ఫాతేహాలు నిర్వహించుకున్నారు. కులమతలు అతీతంగా భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. గ్రామం నంచేగాక ఇతర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున ఉరుసు కార్యక్రమానికి హాజరయ్యారు. మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు డా. బీవీ జయనాగేశ్వరరెడ్డి దస్తగిరయ్య స్వామికి ప్రత్యేక ఫాతేహాలు నిర్వహించారు. అనంతరం కులుమాల టీడీపీ గ్రామా ఉపాధ్యక్షుడు అబ్దుల్ ఇంట్లో విందు చేశారు. అలాగే కులుమాల గ్రామంలో మాజీ ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి పర్యటించారు. ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి తిరుపతయ్యానాయుడు, నూరఅహ్మద్, మండల ఉపాధ్యక్షులు కులుమాల రాముడు, చాంద్‌భాష, బేతాళ బడేసాబ్, చిన్ననేలటూరు నాగన్న, ఎర్రబాడు శ్రీను, నాగరాజు, రమేష్‌నాయుడు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## బెదిరింపుల కారణంతో వ్యక్తి ఆత్మహత్య



**బనగానపల్లె, నవంబర్8, ప్రభాత వార్త:** మండలంలోని నందివర్గం పోలీస్‌స్టేషన్ పరిధిలో గల చెరు వుపల్లె గ్రామానికి చెందిన మేకల శీలన్న(36)కొందరు వ్యక్తుల బెదిరింపుల కారణంగా ఆత్మహ త్య చేసుకుని మృతి చెందినట్లు ఎస్ఐ రామాంజనేయరెడ్డి మంగళవారం తెలిపారు. పలుకూరు గ్రామానికి చెందిన వడ్డె సుబ్బరాయుడు అతని సంబంధీకులు శ్రీకాంత్, నాగరాజు అనే వ్యక్తులు సోమవారం నాడు శీలన్న ఇంటికి వచ్చి కులం పేరు తో తిట్టి బకాయి డబ్బులు వెంటనే ఇవ్వాలని లేకుంటే అంతు చూస్తామని బెదిరించి వెళ్లారని మృతుడి భార్య సుభ ద్రమ్మ పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో భయపడిపోయిన శీలన్న మంగళవారం తెల్లవారుజామున ఇంటిలో ఉరివేసుకుని చనిపోయినట్లు ఎస్ఐ తెలియజేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బనగానపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించి తాము కేసు నమోదుచేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## ముఖ గుర్తింపు హాజరు అందరు పాటించాలి : డిఇఓ



**నంద్యాల విద్య, నవంబరు 8, ప్రభాతవార్త :** రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ సురేష్‌కుమార్ ఇచ్చిన అదేశాల మేరకు జిల్లాలోని అన్ని యాజ మాన్య పాఠశాలలు నేటి నుంచి ముఖ గుర్తిం పు హాజరు విధానాన్ని అందరు పాటించాలని లేనిచో చర్యలు తీసుకోబడతాయని జిల్లా విద్యాశాఖాధికారి ఎం అనురాధ ప్రతే ్యక ఉత్తరు ్వలు ఆర్సినం.0911/ ఐటిసెల్/2022 మేరకు మంగళవారం ఉత్తర్వులు జారీచే శారు. ఈఉత్తర్వుల మేరకు జిల్లా ఉప విద్యాశాఖాధికారులు, మండల విద్యాశాఖాధికారులు, అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అమరావతి నుంచి వచ్చిన అదేశాలు పాటించాలని సూచించారు. పాఠశాల లోకేషన్ అటెండెన్స్ యాప్ నందు తక్కువగా చూపించకుండా నిబంధనలు పాటించాలని అయా ప్రధానోపాధ్యాయులు లోనేషన్‌ను అప్‌డేట్ చేసుకోవాలని సూచించారు. అయా పాఠశాలల ప్రాంగణంలోనే జిఐఎస్ లోకేషన్ ద్వారా తప్పులేకుండా ట్యాగింగ్ చేసుకోవాలని సూచించారు. ఇందులో ఏవరికి ఎలాంటి మినహాయింపు లేదని అందరు ఉపాధ్యాయులు, హెచ్ఎంలు ఈ నిబంధనలు పాటించాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు, ఎయిడెడ్, ఎంపిపి, జిల్లా పరిషత్, మున్సిపల్ పాఠశాలలు, బిసి గురుకులాలు, ఎస్సీ, ఎస్టీ పాఠశాలలు, కెజిబివిలు, మోడల్‌స్కూల్ ఉపాధ్యాయులు కూడ వారి లోకేషన్ అప్‌డేట్ చేసుకునేందుకు బుధవారం ఒక్కరోజు ప్రభుత్వం సమయం కేటాయించిందని అందరు ఉపాధా ్యయులు ఈవిధానం పాటించాలని నిబంధనలు ఏవరు తప్పినా కఠిన చర ్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## కార్పోరేట్ కాలేజీకి దీటుగా..
# ప్రభుత్వ జూనియర్ కళాశాల

### – విద్యార్థులకు మినరల్ వాటర్ ప్లాంట్ – ఆధునీకరణతో విద్యార్థులకు ల్యాబ్ సౌకర్యాలు – ఆహ్లాదకరంగా ఉండేందుకు పార్కు ఏర్పాటుకు చురుకుగా సాగుతున్న పనులు



విద్యార్థులకు దాతల సహాయర్థంతో నిర్మించిన మినరల్ ప్లాంట్

**కోడుమూరు, నవంబర్ 8,(ప్రభావార్త) :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి ఏటా విడుదల చేస్తున్న నాడు నేడు నిధులతో కళాశాలలు, పాఠశాలలు కార్పోరేట్‌కు ధీటుగా రూపు రేఖలు దిద్దుకుంటున్నాయి. ప్రభుత్వ నిధులతో కళాశాలలో అదనపు గదుల నిర్మాణాలతో విద్యార్థులకు గదుల సమస్య లేదనే చెప్పాలి. ఇందులో భాగమే కోడుమూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల కూడా కార్పోరేట్‌కు ధీటుగా విద్యార్థినీ, విద్యార్థులకు చక్కని చదువుతో పాటు కళాశాలకు అవసరమయ్యే కనీస వసతులు, సౌకర్యాలు మెరుగుపర్చేందుకు కళాశాల ప్రిన్సిపాల్ పద్మావతి ప్రత్యేక చొరువ చూపుతోంది. ప్రస్తుతం కళాశాలలో దాతల సహాయర్థంతో విద్యార్థులకు మినరల్ వాటర్ ప్లాంట్, ఆధునీకరణ పనులతో పిజిక్స్, కెమిస్ట్రీ ల్యాబ్స్ సౌకర్యాలు పూర్తి చేశారు. అంతేగాక విద్యార్థులకు క్రీడలకు అనువైన స్థలాల్లలో క్రీడా ప్రాంగణాలకు పనులు జరుగుతున్నాయి. వీటితో పాటు కళాశాల ప్రాంగణంలో ఆహ్లాదకరంగా వాతావర్ణం సమకూర్చేందుకు పార్కుకు సంబందించిన పనులు జరుగుతున్నాయి. కార్పోరేట్‌కు దీటుగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు అని ్న సౌకర్యాలు కల్పిస్తున్నడంతో గత రేండేళ్లుగా ఉత్తీర్ణత శాతం పెరిగిందని కళాశాల ప్రిన్సిపాల్, అద్యాపక బృందం తెలిపింది. వచ్చే ఏడాది నుంచి కళాశాలలో ఎంసెట్, నీట్ పరీక్షలకు ప్రత్యేక బోదనలు : వచ్చే ఏడాది నుంచి జూనియర్ కళాశాలలో విద్యార్థులకు నీట్, ఎంసెట్ పోటీ పరీక్షలకు ప్రత్యేక బోదనలు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ పద్మావతి తెలిపారు. తమ కళాశాలలో చక్కని క్రమ శిక్షతో కూడిన విద్యను అందించేందుకు అన్ని రకాల చర్యలు, ఏర్పాట్లు, వసతులు సమకూరుస్తున్నారు. విద్యార్థులకు అన్ని సదుపాయాలు అందిస్తున్నప్పుడు ప్రైవేట్ కళాశాలలు చేసే ప్రకటనలు చూసి ఆకర్షితులు కావద్దని కళాశాల అద్యాపక బృందం, కళాశాల కమిటి సభ్యులు సూచిస్తోంది.

**దాతల ఔదార్యం :** ఇక్కడ ఏర్పాటు చేసిన ప్రభత్వ జూనియర్ కళాశాలకు శాస్వత స్వంత స్థలం ఇచ్చేందుకు వర్కూరు గ్రామానికి చెందిన గ్రామ పెద్దలు బావాజీరెడ్డితో పాటు గ్రామస్థులు కలిసి దాదాపు పది ఎకరాలు భూమి ఇవ్వడం వారి ఔదార్యంను చాటు కోవడం ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## రహదారుల భద్రతకు పటిష్ట చర్యలు చేపట్టండి

### –ప్రమాదం జరిగే స్థలాల వద్ద ప్రతే ్యక చర్యలు
### –రహదారుల భద్రత కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టరు



సమావేశంలో అధికారులు, జిల్లా కలెక్టరు

**నంద్యాల, నవంబరు 8, ప్రభాతవార్త:** జాతీయ రాష్ట్ర రహదారులు, పట్టణాల్లోని ముఖ్య కూడలి వద్ద ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి భద్రత ప్రమాణాలను పటిష్టపరచాలని జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్ సంబంధిత అధికారులను అదేశించారు. మంగళవారం కలెక్టరు చాంబరులో రహదారుల భద్రత, ప్రమాదాల నియంత్రణ అనే అంశంపై అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి, జిల్లా రవాణా అధికారి నిరంజన్‌రెడ్డి, డిఎంఅండ్ హెచ్ఓ డా.వెంకటరమణ, అర్టీసి రీజినల్ మేనేజర్‌లు పాల్గొన్నారు. ఈసందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ పక్కా ప్రణాళికలు రూపొందించుకొని అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని సూచించారు. పట్టణంలోని బొమ్మలసత్రం బ్రిడ్జిపై, బస్టాండ్, నూనెపల్లెకు వెళ్లె మలుపు ఇరుకుగా ప్రమాదకరంగా ఉందని అదనపు ఫిల్లర్లు వేసి రోడ్డు వెడెల్పుకు వెంటనే చర్యలు తీసుకోవాలని అర్అ ండ్బి అధికారులను కలెక్టరు అదేశించారు. ఆర్అండ్‌బి గేస్ట్‌హౌస్ నుంచి నూనెపల్లె జంక్షన్ వరకు రహదారి విస్తరణకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. అతివేగంగా వాహనాలు నడిపే వ్యక్తులపై రవాణా పోలీసుశాఖలు కఠినంగా వ్యవహారించాలన్నారు. పట్టణంలోని వై జంక్షన్, నూనెపల్లె, నూనెపల్లె క్రాస్‌రోడ్డు, టెక్కె సర్కిల్ తదితర కూడళ్ళల్లో ప్రమాదాల నియంత్రణకు, బోర్డులు, స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని మున్సిపల్, ట్రాఫిక్ పోలీస్ అధికారులను అదేశించారు. ప్రమాదకర స్థలాల్లో 108 వాహనాలు పిహెచ్‌సిల్లో వైద్యసిబ్బంది ఎప్పుడు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని డిఎంఅండ్‌హెచ్ఓను అదేశించారు. ఆర్టీసి బస్సుల్లో ప్రమాదాల నియంత్రణపై డ్రైవర్లకు అవగాహన సదస్సును నిర్వహించాలన్నారు. ఎస్పీ రఘువీర్‌రెడ్డి మాట్లాడుతూ జాతీయ, రాష్ట్ర రహదారుల్లో స్పీడ్‌గన్స్, సిసి కెమెరాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అధికారులను అదేశించారు. సమావేశంలో డిఎస్పీ మహేశ్వర్‌రెడ్డి, ఎంవిఐలు శ్రీకాంత్, రవిశంకర్‌నాయక్, జిటి నాయుడు, క్రాంతికుమార్ తదితరులు పాల్గొనా ్నరు.

## సాంకేతిక విజ్ఞానంతోనే ఉపాధి అవకాశాలు - ఆర్థికశాఖ మంత్రి బుగ్గన



డ్రోన్ పనిచేసే విధానాన్ని అడిగి తెలుసుకుంటున్న ఆర్థికశాఖ మంత్రి బుగ్గన

**బేతంచెర్ల, నవంబర్8, ప్రభాతవార్త:** ప్రస్తుత కాలంలో సాంకేతిక విజ్ఞానం పెంపొందించుకోవడం ద్వారానే అధిక ఉపాధి అవకాశాలు ఉంటాయని ప్రతిఒక్కరు గుర్తించాలని రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి యువతకు హితవు పలికారు. మంగళవారం శేషారెడ్డి ఉన్నత పాఠశాల నందు ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన డ్రోన్ శిక్షణ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం డ్రోన్స్ వినియోగం రోజు రోజుకు పెరుగుతుందని దీనిలో నైపుణ్యత సాధిస్తే ఉన్నతమైన ఉద్యోగాలు సాధించుకోవచ్చని ఆయన సూచించారు. అనంతరం డ్రోన్ పనిచేసే విధానాన్ని ఇంజనీర్లను అడిగి తెలుసుకున్నారు. అత్యంత ఉత్తమమైన నైపుణ్యతను సాధించేలాగా శిక్షణ పొందుతున్న యువతను తీర్చిదిద్దాలని ట్రైనర్లకు సూచించారు. ఆయనతోపాటు ఎంపిపి బుగ్గన నాగభూషణంరెడ్డి, ఏపీ స్కిల్‌డెవలప్‌మెంట్ నంద్యాల జిల్లా మేనేజర్ ప్రతాప్‌రెడ్డి, డ్రోన్ ఇంజనీర్లు ఆసిఫ్, సుల్తాన్, వెంకటేశ్వరరెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ చలంరెడ్డి, వైకాపా నాయకులు గుని నాగరాజు, రామచంద్రుడు, అధికారులు ఉన్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**ఓర్వకల్, నవంబర్08, ప్రభాతవార్త ;** సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన చెక్కులను మంగళవారం పాణ్యం ఎమ్మెల్యే, టీటీడీ ధర్మకర్తల మండలి సభ్యులు కాటసాని రాంభూపాల్‌రెడ్డి పంపిణీ చేశారు. నియోజకవర్గంలోని దాదాపు 26 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద వచ్చిన రూ.22,10,000 విలువైన చెక్కులను బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం సహాయ నిధి కింద మంజూరైన డబ్బులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం బాధితుల సంక్షేమానికి ఎల్లప్పుడూ కృషి చేస్తుందన్నారు. వైసీపీ రైతు విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి, మాజీ సర్పంచ్ చెన్నారెడ్డి, ఆయా గ్రామాలకు చెందిన కార్యకర్తలు పాల్గొన్నారు.

## గిట్టుబాటు ధర పలకని కొత్తిమీర



కొత్తి మీర పంటను దున్నేస్తున్న రైతు

**గోనెగండ్ల నవంబరు 8 ప్రభాతవార్త :** కొత్తిమీర పంటకు గిట్టుబాటు ధర పలకడం లేదు. దీంతో కొత్తిమీర సాగు చేసిన రైతు లబోదిబోమంటున్నాడు. గత 15 రోజుల క్రితం కురిసిన వర్షా కారణంగా కొత్తిమీర పంట దెబ్బతింది. దీంతో పంట చేతికి అందలేదు. అరకొరగా అందినప్పటికి ధర పలకడంలేదు. ఎకరం లో కొత్తి మీర పంటను సాగు చేసేందుకు గాను రూ.30వేలు పెట్టుబడి అవుతుంది. ఈ పంట 40 రోజుల్లో కోతకు వస్తుంది. అందును తప్పితే ఇక పంట ముదరడంతో కొనేందుకు వ్యాపారులు రారు. దీంతో పంట లేతగా ఉన్న సమయంలోనే అమ్మకాలు జరగాలి, కాని గిట్టుబాటు ధర పలకడం లేదు. ఒక ఎకరం కు 100 నుంచి 120 బెడ్లు వేస్తారు. అందులో కొత్తిమీర పంటను సాగు చేస్తారు. వ్యాపారులు బెడ్ల ప్రకారం కొనుగోలు చేస్తారు. బెడ్ ప్రస్తుతం రూ.100 పలుకుతుంది. వ్యాపారం రూ.10వేలు దాటడంలేదు పెట్టుబడి కూడా రావడం లేదు. కూలీలు కూడా గిట్టుబటు కాకపోవడంతో గోనెగండ్లకు చెందిన రైతు మహబుబ్‌బాష తాను ఎకరంలో సాగుచేసిన కొత్తిమీర పంటను ట్రాక్టర్‌తో దున్నివేశాడు. గోనెగండ్ల మండల వ్యాప్తంగా 1000 ఎకరాల్లో కొత్తిమీర పంటను సాగుచేశారు.


## ఇంటింటికి కొళాయి కనెక్షన్‌లో అక్రమవాసూల్



సమావేశంలో మాట్లాడుతున్న వైసిపి నాయకులు

**దేవనకొండ, నవంబరు 8, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా జలజీవన్ మిషన్ కింద ఉచితంగా ఇంటింటికి కొళాయి అనే పథకాన్ని అమలు చేస్తుందని దీనిని ఆసరా చేసుకుని మండలంలోని వెలమకూరు గ్రామ సర్పంచ్ కొళాయి కనెక్షన్లు మంజూరు చేయడంలో అక్రమ వసూళ్లకు పాల్పడినట్లు ఆ గ్రామ వైసిపి నాయకులు రామచంద్ర, ఆంజనేయులు, గుండు రంగస్వామిలు తెలిపారు. మంగళవారం స్థానిక వైసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ టెండర్ వర్క్ కింద గ్రామానికి చెందిన జలజీవన్ మిషన్ మంజూరు అయిందని గ్రామంలో దాదాపుగా 250కుళాయిలు వేశారని ఒక్కొక్క కొళాయి కనెక్షన్‌కు రూ.2వేలు వసూలు చేసినట్లు ఆరోపించా రు. పంచాయతీ కార్యదర్శి ప్రమేయం లేకుండా కొళాయి కనెక్షన్ తీసుకున్న వారికి స్వతహాగా సర్పంచ్ రశీదులు ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే ఎస్‌సి కాలనీ నందు కూడా డబ్బులు ఇవ్వని వారికి కుళాయిలు వేయలేదన్నారు. ఈ అక్రమ వసూళ్లపై జిల్లా కలెక్టర్‌కు స్పందనలో ఫిర్యాదు చేస్తామన్నారు. సంబంధిత అధికారులు విచారించి అక్రమాలకు పాల్పడిన సర్పంచ్‌పై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు సోమన్న, లింగప్ప పాల్గొన్నారు.

## తెదేపా కార్యకర్తలు ధైర్యంగా ఉండండి అండగా నేను ఉంటాను : కెఇ శ్యాంబాబు



మాట్లాడుతున్న పత్తికొండ తెదేపా ఇంచార్జ్ కెఇ శ్యాంబాబు

**వెల్దుర్తి, నవంబర్8, ప్రభాతవార్త :** తెదేపా కార్యకర్తలు ధైర్యంగా ఉండాలని వారికి అండగా నేనుంటానని పత్తికొండ నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్ కెఇ శ్యాంబాబు అన్నారు. స్థానిక బొమ్మన శివశంకర్‌రెడ్డి స్వగృహం ఆవరణలో మంగళవారం మండల తెదేపా అధ్యక్షులు టి.ఇ.బలరాంగౌడ్ అధ్యక్షతన నిర్వహించిన మండల తెదేపా కార్యకర్తల సమావేశానికి కెఇ శ్యాంబాబుతో పాటు జిల్లాతెదేపా నాయకులు బొమ్మిరెడ్డిపల్లి సుబ్బరాయుడు, మండల నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కెఇ శ్యాంబాబు మాట్లాడుతూ గత తెదేపా ప్రభుత్వ హాయంలో పత్తికొండ నియోజకవర్గంలోని 68 చెరువులకు హ ంద్రీనీవా కాలువ నుంచి నీటిని మళ్లించి నింపే పనులు రూ.260కోట్ల రుపాయలతో నాటి డిప్యూటీ సిఎం కెఇ క్రిష్ణమూర్తి సారథ్యంలో ప్రారంభించి 70 శాతం పనులు చేపట్టామన్నారు. నేడు అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం మూడున్నర సంవత్సరాలు దాటిన 30 శాతం పనులు పూర్తిచేయలేక పోయిందన్నారు. వైకాపా నాయకులకు సేవా చేసే గుణం లేదన్నారు. ప్రజలు వెళ్లి ఏమైనా అభివృద్ధిపనుల గురించి అడిగేందుకు వెళ్తే ఏమి పని కావాలి మీరు తెదేపా వారు కదా అంటున్నారన్నారు. తెదేపా ప్రభుత్వ హాయంలో తొగర్చేడు నుంచి వెల్దుర్తికి కరెంటు వేయించి పైపులైన్ ద్వార నీటిని నాడు తెప్పించామన్నారు. సిసి రోడ్లు వేయించామని, చెక్‌డ్యాం పనులు చేయించామన్నారు. అయితే మనం చేసిన పనులు మనం చెప్పుకోలేక పోయామన్నారు. పత్తికొండ తాలుకా తెలుగుదేశం అడ్డా అని, తెదేపా నాయకులు, కార్యకర్తలందరు సహాకరిస్తే పత్తికొండ నియోజకవర్గంలో తెదేపా జెండాను ఎగురవేస్తామన్నారు. వైకాపా వారి దౌర్జన్యాలకు భయపడేది లేదన్నారు. త్వరలోనే వెల్దుర్తి మండలం బుక్కాపురం గ్రామం నుంచి పాదయాత్ర చేస్తూ ప్రతి ఇంటికి తిరుగుతానన్నారు. అవసరమైతే రాత్రి బస చేసైనా ప్రజల బాధలు తెలుసుకుంటానన్నారు. ఆ బాధలను తెదేపా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు, నారాలోకేష్‌బాబుకు చెప్పుకుందామన్నారు. ఇలాంటి బాధలు పోవాలంటే మనకు చంద్రబాబు రావాలన్నారు. ఇక నుంచి మండలంలోని తెదేపా నాయకులకు, కార్యకర్తలకు ఏ కష్టమొచ్చిన అందరు కలిసి సమిష్టిగా ఎదుర్కొని పోరాటం చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాతెదేపా నాయకులు బొమ్మిరెడ్డిపల్లి సుబ్బరాయుడు, మండల తెదేపా అధ్యక్షులు టి.ఇ.బలరాంగౌడ్, నాయకులు యల్.నగరం విజయమోహన్‌రెడ్డి, పుల్లగుమ్మినాగేశ్వరరెడ్డి, సూదేపల్లి జయరాముడు, బొమ్మిరెడ్డిపల్లి లక్ష్మీరెడ్డి, గుంటుపల్లి ఈదుల వెంకటరాముడు, చెర్లకొత్తూరు పుల్లయ్య, మండల తెలుగు యువత అధ్యక్షులు సుధాకర్‌గౌడ్, సూదేపల్లి మోహన్‌రెడ్డి, రామచంద్రుడు, మెకానిక్ నారాయణగౌడ్, బోగోలు సర్పంచ్ అమర్‌నాథ్‌గౌడ్, వీరభద్రుడు, నర్సాపురం రాజేశ్వరరెడ్డి, వెంకటేశ్వర్లు గౌడ్, మాజీ జడ్పీటిసి ఐజయ్య, రామచంద్రనాయుడు, బజారు, కలుగోట్ల సర్పంచ్ మద్దిలేటి, రత్నాపల్లి క్రిష్ణారెడ్డి, రామళ్లకోట బాబుగౌడ్, శశి, రవిగౌడ్, మంగంపల్లి శ్రీనివాసులు, మల్లెపల్లి రమణారెడ్డి, బింగిదొడ్డి రాంమోహన్‌రెడ్డి, సూదేపల్లి రామాంజనేయులు, అల్లుగుండు శివ, మదార్‌పురం మల్లికార్జున, మల్లెపల్లి నాయుడు, రత్నాపల్లి ఆనంద్, గోవర్ధనగిరి రామచంద్రుడు, రాఘవేంద్రగౌడ్, లక్ష్మన్న, తదితరులు పాల్గొన్నారు.

## ఆస్పత్రిని తనిఖీ చేసిన సబ్ కలెక్టర్



వైద్యులతో మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్

**ఆదోని టౌన్, నవంబర్08, ప్రభాతవార్త ;** ఆదోని పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిని మంగళవారం సబ్ కలెక్టర్ అభిషేక్‌కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మొదట వైద్యాధికారులతో పరికరాలు, ట్యాబ్లెట్స్, శానిటైజేషన్, వివిధ రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం వివిధ కారణాలతో ఆస్పత్రిలో చికిత్స తీసుకుంటున్న రోగులను పరామర్శించి, సమయానికి వైద్యం అందిస్తున్నారా లేదా, ట్యాబ్లెట్స్, చికిత్సలు అందిస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు.

## బాలల హక్కులను పరిరక్షిద్దాం




బాలల హక్కులపై ప్రసంగిస్తు న్న జిల్లా అధికారి

**నంద్యాల, నవంబరు 8, ప్రభాతవార్త:** జిల్లాలో బాలుల హక్కులు పరిరక్షించేందుకు ప్రతే ్యక చట్టాలున్నాయని వాటిని అతిక్రమిస్తే ఎంతటివారికైనా శిక్ష తప్పదని జిల్లా బాలల భద్రతా అధికారి టి శారదా పేర్కొన్నారు. సోమవారం బాలల హక్కుల మాసోత్సల్లో భాగంగా బర్డ్స్, మదర్‌సొసైటిల అధ్వర్యంలో బాలల హక్కులపై బాలలు ఎదుర్కొంటున్న సమస్యలపై అవగాహన సదస్సును నిర్వహించారు. బాలబాలికలు పాఠశాలల్లో ఉండాలని బాలకార్మికులుగా మారితే వారి జీవితం అస్తవ్యస్తం అవుతుందన్నారు. 14 సంవత ్సరాల పిల్లలను ఏవరు కూడ పనుల్లో పెట్టుకోరాదని దుకాణాల యజమానులను అదేశించారు. బాలల హక్కుల గురించి భద్రత గురించి ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టిందన్నారు. బర్డ్స్ సంస్థ అధినేత పాల్‌రాజారావు మాట్లాడుతూ బాలల హక్కుల నివేదికను రాష్ట్రస్థాయిలో జరిగే సమావేశంలో చర్చించి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా మని చెప్పారు. మదర్‌సొసైటి అధినేత మిద్దె రామరావు మాట్లాడుతూ జిల్లాలో బాలబాలికలు క్రమశిక్షణతో కూడిన విద్యను అలవర్చుకోవాలని, బాల్య వివాహాలను అరికట్టెందుకు తమవంతు ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో దివాకర్, వెంకటేశ్వర్లు, పద్మా, నరసింహులు, నంద్యాల, చాగలమర్రి, ఆళ్లగడ్డ, పాఠశాలల బాలబాలికలు, ఉపాధా ్యయులు మోడల్‌స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## వాహనాల పత్రాలను చూపించి వాహనాలను తీసుకెళ్లండి : త్రీటౌన్ సీఐ



**ఆదోనిటౌన్, నవంబర్08, ప్రభాతవార్త ;** ఆదోని త్రీటౌన్ పరిధిలో వివిధ కేసుల్లో పట్టుబడిన మోటార్ సైకిళ్లను స్టేషన్ వద్ద ఉంచామని, వాటికి సంబంధించిన సరైన పత్రాలను చూపించి వాహనాలను తీసుకెళ్లాలని ఆదోని త్రీటౌన్ సీఐ చంద్రబాబు సూచించారు. ఈ మేరకు మంగళవారం ఆయన మాట్లాడుతూ మొత్తం 10 మోటార్ సైకిల్‌లను వివిధ కేసుల్లో స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఇందులో మహీంద్ర సెంటురో, టీవీఎస్ ఎక్స్ఎల్ ఆటో పవర్, సూపర్ ఎక్స్ఎల్ హెవీ డ్యూటీ, సూపర్ స్ప్లెండర్, టీవీఎస్ ఎక్స్ఎల్, హీరో స్ప్లెండర్, హీరో హోండా సీడీ 100 మూడు మోటార్ సైకిళ్లు,, హీరో హోండా స్ప్లెండర్ ఉన్నాయన్నారు. వాటి యజమానులు డ్రైవింగ్ లైసెన్సు, ఆర్‌సీ తదితర పత్రాలను చూపించి వాహనాన్ని తీసుకెళ్లాలన్నారు. లేనిపక్షంలో కొద్ది రోజుల తర్వాత వాహనాలకు వేలంపాటలు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**ఆదోని రూరల్, నవంబరు 8, ప్రభాతవార్త :** రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతిచెందిన సంఘటన ఆదోని–చిన్నపెండేకల్ రహదారిలో మంగళవారం చోటు చేసుకుంది. వివరాల మేరకు మంగళవారం ఉదయం 11.15గంటలకు సాంబగల్లు గ్రామ పొలిమేరలో ఉన్న ఆదోని, చిన్న పెండేకల్ రోడ్డుపై హెచ్ మోజేష్ పొలం సమీపంలో ఏపి21బిఏ2189 నంబరు ఫ్యాషన్ ప్రోమోటర్ సైకిలపై వస్తుండగా ఏపి39టిఎన్7835నంబరు గల ఆటో అతివేగంగా అజాగ్రత్తగా నడుపుకుంటూ వచ్చి మోటర్‌సైకిల్‌ను ఢీకొంది. ఈ ప్రమాదంలో చిన్నపెండేకల్ గ్రామానికి చెందిన మూలిగేరి పెద్ద లక్ష్మన్న కుమారుడు రామకృష్ణ అక్కడికక్కడే మృతిచెందగా చంద్రకు చేయి విరిగింది. ఈ మేరకు తాలుక ఎస్ఐ గోపాల్‌రెడ్డి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## బలిజ సంఘం కార్తీక వనభోజనాలకు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డికి ఆహ్వానం



ఆహ్వానపత్రికను ఎమ్మెల్యేకి అందజేస్తున్న బలిజ సంఘం సభ్యులు

**బనగానపల్లె, నవంబర్8, ప్రభాతవార్త:** పవిత్ర కార్తీకమాసాన్ని పురస్కరించుకుని బనగానపల్లె మండల శ్రీకృష్ణదేవరాయ బలిజ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్తీక వనభోజనానికి మంగళవారం ఉదయం బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డిని ఆహ్వానించారు. బలిజ సంఘం మండల అధ్యక్షులు గోపిశెట్టి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సంఘం నేతలు, సభ్యులు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి నివాసానికి వెళ్లి ఆహ్వాన పత్రికను అందజేసి ఆహ్వానించారు. ప్రతి ఏడాదిలాగే ఈసారి కూడా మండలస్థాయిలో బలిజ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 13వ తేదిన కార్తీక వనభోజన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి గతంలో బలిజ సంఘానికి ఇచ్చిన హామీ మేరకు యాగంటిలో అన్నదాన సత్రం కోసం స్థలం కేటాయిస్తామని భరోసా కల్పించారు. అలాగే పట్టణంలోని ఆర్అండ్ బీ గెస్ట్‌హౌస్ నుండి కొత్త పోలీస్‌స్టేషన్ వరకు రోడ్డు వెడల్పు కార్యక్రమం జరుగుతుందని ఆ నిర్మాణం పూర్తయిన అనంతరం రహదారిలో డివైడర్లు ఏర్పాటు చేస్తామని ఆ ప్రాంతంలో ఒకచోట శ్రీ కృష్ణదేవరాయల విగ్రహం ఏర్పాటు చేయిస్తామని హామీ ఇచ్చారు. ఇందుకు బలిజ సంఘం సభ్యులు హర్షం వ్యక్తం చేసి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ హెడ్‌మాస్టర్ సూరా రామసుబ్బయ్య, రామకృష్ణాపురం కొట్టె రవి, భానుముక్కల సొసైటీ చైర్మన్ నీలి శ్రీనివాసులు, కాపులపల్లె నామాల మహేష్, ఎయిర్‌టెల్ మనోహర్, కృష్ణ, ప్రసాద్, రాముడు, ఈశ్వర్, గోవిందిన్నె వెంకటయ్య, శివరామిరెడ్డి, మధు, పలుకూరు నీలి రమేష్, ప్రసాద్, బలిజ సంఘం సభ్యులు పాల్గొన్నారు.